క్లుప్తంగా

జగనన్నకు మరోసారి పట్టం కడదాం



మాట్లాడుతున్న వక్తలు

ఒంగోలు సెంట్రల్: ప్రజా రంజక పాలన అందిస్తున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డికి మరోసారి పట్టం కడదామని వైఎస్సార్ సీపీ ఒంగోలు అర్బన్ మండల అధ్యక్షుడు రాయపాటి అంకయ్య అన్నారు. 6వ డివిజన్‌లో శుక్రవారం వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రస్తుతం అమలు అవుతున్న సంక్షేమ పథకాలు కొనసాగాలన్నా, మరింత అభివృద్ధి జరగాలన్నా మరోసారి సీఎంగా జగనన్నకు అవకాశం ఇవ్వాల్సిన ఆవశ్యతను వక్తలు వివరించారు. కార్పొరేటర్ సీహెచ్ శ్రీనివాసరావు, అధికారులు పాల్గొన్నారు.

మాదిగ ఉద్యోగుల సెమీ క్రిస్మస్ రేపు

ఒంగోలు: స్థానిక అంబేద్కర్ భవన్‌లో ఆదివారం మాదిగ ఉద్యోగుల సెమీ క్రిస్మస్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు మాదిగ ఉద్యోగుల సమాఖ్య జిల్లా అధ్యక్షుడు కత్తి ఐజాక్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. సాయంత్రం 4 గంటలకు ప్రారంభం అయ్యే ఈ కార్యక్రమంలో మహాజన నేత మందకృష్ణ మాదిగ హాజరవుతారన్నారు. కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

పన్ను వసూళ్లలో వేగం పెంచాలి

- నగర కమిషనర్ ఎం.వెంకటేశ్వరరావు



ఇందిరమ్మ గృహాల్లో డ్రైనేజీ పనులను పరిశీలిస్తున్న కమిషనర్ వెంకటేశ్వరరావు

ఒంగోలు సబర్బన్: నగర అభివృద్ధి కోసం పన్నుల వసూళ్ళలో వేగం పెంచాలని ఒంగోలు నగర కమిషనర్ ఎం.వెంకటేశ్వరరావు అధికారులను ఆదేశించారు. శుక్రవారం వార్డు సచివాలయాలను ఆకస్మికంగా తనిఖీ చేపట్టారు. తూర్పు క్రిస్టియన్ పాలెం వార్డు సచివాలయం, 8వ డివిజన్‌లో ఇప్పటి వరకు జరిగిన అభివృద్ధి పనుల వివరాలను సచివాలయ అడ్మిన్‌ను అడిగి తెలుసుకున్నారు. ఇందిరమ్మ కాలనీలో డ్రైనేజీ పనులను, గుత్తికొండవారిపాలెంలో డంపింగ్ యార్డు వద్ద మొక్కలు నాటే కార్యక్రమాన్ని పరిశీలించారు. 9వ డివిజన్ కార్పొరేటర్ వెన్నపూస శోభారాణి వెంకటరెడ్డి, కాంట్రాక్టర్ పెరుగు వాసు, డీఈఈ రఘురాం, ఏఈ సాయి రామ్ పాల్గొన్నారు.

అమరజీవి పొట్టి శ్రీరాములు

ఒంగోలు సెంట్రల్, ఒంగోలు మెట్రో: ప్రత్యేక భాషా ప్రయుక్త రాష్ట్రాల కోసం 56 రోజుల పాటు నిరహార దీక్ష చేసి అసువులు బాసిన పొట్టి శ్రీరాములుకు భారత రత్న అవార్డు ఇవ్వాలని వాసవి క్లబ్ అధ్యక్షుడు చీదేళ్ల వెంకట ప్రసాద్ అన్నారు. అమరజీవి పొట్టి శ్రీరాములు వర్ధంతిని వాసవి క్లబ్, కేసీసీఎఫ్ యూత్ ఆధ్వర్యంలో నిర్వహించారు. సీతారాంపురంలో శ్రీ వాసవి విద్యా నిధి ఆర్యవైశ్య బాలుర వసతి గృహ ప్రాంగణంలోని పొట్టి శ్రీరాములు విగ్రహానికి నివాళులర్పించారు. కేశవ స్వామి పేటలో ఆలయముల వద్ద పేదలకు, యాచకులను అల్పాహారాన్ని పంపిణీ చేశారు. క్లబ్ బాధ్యులు గుర్రం రంగనాథ్, దర్శి మనోహర్, చీదేళ్ల వెంకట ప్రసాద్, ఏల్చూరి నగేష్ గుప్తా, జంధ్యం, నేరేళ్ల శ్రీనివాసరావు, నూకల శ్రీనివాసరావు, కూనల శ్రీనివాస రావు, సామి సత్యనారాయణ, వాసవి విద్యానిధి, వసతి గృహం కమిటీ కార్యదర్శి నూనె రామాంజనేయులు పాల్గొన్నారు. బీజేపీ ఆధ్వర్యంలో స్థానిక సీవీఎన్ రీడింగ్‌రూమ్ వద్ద గత అమరజీవి పొట్టి శ్రీరాములు విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. యోగయ్య యాదవ్, రంగనాథం, శ్రీరాములు, సెగ్గం శ్రీనివాసరావు, ధనిశెట్టి రాము, సుభాని, గుర్రం సత్యనారాయణ, కనుమల రాఘవులు, పిన్నంటి తిరుమలరావు పాల్గొన్నారు.



ఒంగోలు వాసవి క్లబ్ ఆధ్వర్యంలో నివాళులర్పిస్తున్న బాధ్యులు

ఒంగోలు సిటీ: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నిర్మాత, భాషా ప్రయుక్త రాష్ట్రాల పితామహుడు అమరజీవి పొట్టి శ్రీరాములని, భారత ఏకీకరణకర్త ఉక్కుమనిషి సర్దార్ వల్లభాయ్ పటేల్ అని జిల్లా సంస్థ కార్యదర్శి కాసు ఆదిలక్ష్మి అన్నారు. శుక్రవారం ఒంగోలు జిల్లా కేంద్ర గ్రంథాలయంలో మహనీయుల వర్ధంతి పురస్కరించుకొని వారి చిత్రపటాల వద్ద నివాళులర్పించారు. ఉపగ్రంథపాలకురాలు బొమ్మల కోటేశ్వరి, విశ్రాంత డిప్యూటీ కలెక్టరు పి.పేరయ్య, గ్రంథాలయ సిబ్బంది కోటేశ్వరరావు, శాంసన్, సందీప్, కృష్ణవేణి, అనిల్‌బాబు, మృదుల్ కుమార్, లక్ష్మి పాల్గొన్నారు.

ఒంగోలు టౌన్: ఆయుష్ శాఖ కార్యాలయంలో ఆయుష్ ఉపసంచాలకులు నివాళులర్పించారు. ప్రభుత్వ ఆయుర్వేద, హోమియో వైద్యులు డా.భీమనాథ్, డా.భ్రమరాంబ పాల్గొన్నారు.

పొట్టి శ్రీరాములుకు ఘన నివాళులు

చీమకుర్తి: అమరజీవి పొట్టి శ్రీరాములుకు సంతనూతలపాడులోని ఆర్యవైశ్య కల్యాణ మండపం వద్ద వాసవీ, మహిళాక్లబ్ సభ్యులు ఘనంగా నివాళులర్పించారు. శుక్రవారం ఆయన వర్ధంతిని పురస్కరించుకొని ఆయన విగ్రహంతో పాటు గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో వాసవీ, మహిళా క్లబ్ సభ్యులు వీఎస్ ప్రసాదరావు, జీఎల్ ప్రసాదరావు, అధ్యక్షుడు జీ.బదరీనారాయణ, జీ.పద్మజ, స్థానిక నాయకులు పాల్గొన్నారు.



పొట్టి శ్రీరాములకు నివాళులర్పిస్తున్న వాసవీ, మహిళాక్లబ్ సభ్యులు



ఆయుష్ కార్యాలయంలో నివాళులర్పిస్తున్న వైద్యులు

రాష్ట్రానికి జగన్ ఆవశ్యకత ఎంతో ఉంది

నాగులుప్పలపాడు: ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆవశ్యకత ఎంతో ఉందని మండల కన్వీనర్ పోలవరపు శ్రీమన్నారాయణ అన్నారు. వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమంలో భాగంగా మాచవరం సచివాలయం పరిధిలో శుక్రవారం నిర్వహించిన కార్యక్రమంలో సచివాలయం పరిధిలో అందిన సంక్షేమ పథకాల బోర్డును ప్రదర్శించిన అనంతరం పార్టీ జెండా ఎగురవేసి మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నాయకత్వంలో మాచవరం గ్రామానికి రూ.18 కోట్లతో సంక్షేమం, అభివృద్ధి కార్యక్రమాలు జరిగాయని అన్నారు. ప్రతి పేదవాడి ఇంటికి సంక్షేమ పథకాలు అందించిన ఘనత జగన్‌మోహన్ రెడ్డిదేనని తెలిపారు. మండలం జేసీఎస్ కన్వీనర్ కొమ్మూరి సుధాకర్ మాట్లాడుతూ మండలంలోని 20 సచివాలయాల్లో వై ఏపీ నీడ్స్ జగన్ అనే కార్యక్రమాన్ని దిగ్విజయంగా పూర్తి చేశామని తెలిపారు. ఈ రాష్ట్రంలో పేద, దళిత, గిరిజన బడుగు, బలహీన వర్గాల ప్రజలు సంతోషంగా జీవిస్తున్నారంటే ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి పాలన ద్వారానే సాధ్యమైందని, అందుకే ప్రతి ఒక్కరూ 2024 లో కూడా మళ్లీ జగనే ముఖ్యమంత్రి కావాలని కోరుకుంటున్నారని అన్నారు. ఈ సందర్భంగా గ్రామంలో జరిగిన అభివృద్ధిని వివరిస్తూ పార్టీ జెండాని ప్రతి ఇంటిపై ఎగురవేశారు. కార్యక్రమంలో పార్టీ మండల ఉపాధ్యక్షుడు ఇనగంటి రవణారెడ్డి, ఉప సర్పంచ్ ఉలిచి నాగేశ్వరరావు, సచివాలయ కన్వీనర్ కాకుమాని స్టాలిన్, ఇనగంటి అంజిరెడ్డి, బీమవరపు నాగకుమారి, మాజీ సర్పంచ్ ఇర్మియా, సెక్రటరీ అరుణ, ఎంఎల్ఓ కొమ్ము మహేష్, గృహసారథులు, వలంటీర్లు పాల్గొన్నారు.



మాచవరం సచివాలయంలో సంక్షేమ పథకాల బోర్డును ఆవిష్కరిస్తున్న పార్టీ నాయకులు

మాంటిస్సోరీలో ఆరోగ్య పరీక్షలు



వైద్య పరీక్షలు నిర్వహిస్తున్న జూనియర్ రెడ్ క్రాస్ బృందం

ఒంగోలు: స్థానిక మాంటిస్సోరీ స్కూలులో జూనియర్ రెడ్ క్రాస్ ఆధ్వర్యంలో శుక్రవారం ఆరోగ్య శిబిరం నిర్వహించడం సంతోషకరమని పాఠశాల కరస్పాండెంట్ శబరీనాథ్ పేర్కొన్నారు. కంటి, దంత పరీక్షలు నిర్వహించారు. కృష్ణ నేత్రాలయ ఆసుపత్రి వైద్యులు డాక్టర్ రాజశేఖరరెడ్డి , హ్యాపీ డెంటల్ హాస్పిటల్ వైదులు డాక్టర్ కళ్యాణ్ వర్ధన్, పాఠశాల ప్రిన్సిపాల్ నూరుద్దీన్, వైస్ ప్రిన్సిపాల్ నరేష్ బాబు పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో లక్ష్మీ గణపతి హోమం



లక్ష్మీ గణపతి హోమం నిర్వహిస్తున్న రుత్వికులు

ఒంగోలు మెట్రో: స్థానిక మంగమూరు రోడ్ లోని వెలసియున్న శ్రీ హరిహర సుత అయ్యప్ప స్వామి దేవస్థానంలో వార్షిక పవిత్రోత్సవాల సందర్భంగా శుక్రవారం పూజలు నిర్వహించారు. మాలధారులు, భక్తులు తీర్థప్రసాదాలను స్వీకరించారు. స్థానిక కేశవ స్వామిపేటలో వేంచేసియున్న ప్రసన్న చెన్నకేశవ స్వామి దేవస్థానంలో రాజలక్ష్మి అమ్మవారికి ఆలయ ప్రాకారోత్సవం శుక్రవారం రాత్రి నిర్వహించారు. చైర్మన్ ఈదుపల్లి గురునాథరావు, కార్యనిర్వహణాధికారి డి. రజని కుమారి తదితరులు పాల్గొన్నారు.



అమ్మవారి ప్రాకారోత్సవంలో భక్తుల ఆలయ నిర్వాహకులు

పోటీ ప్రపంచంలో ఆంగ్ల భాష ముఖ్యం



నారాయణ పాఠశాలలో మాట్లాడుతున్న ఏజీఎం పెద్దిరెడ్డి

ఒంగోలు: పోటీ ప్రపంచంలో విద్యార్థులు రాణించాలంటే చిన్న తనం నుంచే ఆంగ్ల భాష ముఖ్యమని నారాయణ విద్యా సంస్థల ఏజీఎం ఎస్.పెద్దిరెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం స్థానిక భాగ్యనగర్‌లోని నారాయణ ఒలింపియాడ్ పాఠశాలలో జిల్లాస్థాయి సాఫ్ట్ స్కిల్స్ డిపార్టుమెంట్ ఆధ్వర్యంలో మాస్టర్ ఆరేటర్, మోడల్ యూనిఫైడ్ నేషన్స్ కార్యక్రమంతో గ్రాండ్ ఫినాలే కార్యక్రమం ముగిసింది. పెద్దిరెడ్డి మాట్లాడుతూ ఆంగ్లభాషతో పాటు కమ్యూనికేషన్ స్కిల్స్ ముఖ్యమని, అటువంటి నైపుణ్యాలను మెరుగుపరుచుకోవడానికి ఈ కార్యక్రమం ఎంతగానో తోడ్పడుతుందన్నారు. సాఫ్ట్ స్కిల్ డిపార్టుమెంట్ అసిస్టెంట్ జనరల్ మేనేజర్ సాధిక్ మాట్లాడుతూ విద్యార్థి దశ నుంచే ప్రపంచ దేశాలు ఎదుర్కొంటున్న సమకాలీన సమస్యలు, అభివృద్ధి పట్ల అవగాహన కలిగించేందుకు మోడల్ యూనిఫైడ్ నేషన్స్ కార్యక్రమం ఉపయోగపడుతుందని చెప్పారు. విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. అతిథులుగా ఆర్ఐ శ్రీను, విజయలక్ష్మి, క్లస్టర్ ప్రిన్సిపాల్ వేదవతి, సాఫ్ట్ స్కిల్ ఆర్ఎస్‌టి జీవన్ పాల్గొన్నారు.

కేంద్ర ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

నాగులుప్పలపాడు: అట్టడుగు వర్గాల ప్రజల అభ్యున్నతి కోసం ప్రధానమంత్రి నరేంద్ర మోదీ చేపట్టిన కార్యక్రమాలను అర్హత ఉన్న ప్రతి ఒక్కరూ ఉపయోగించుకోవాలని పొగాకు బోర్డు సభ్యుడు పొద వరప్రసాద్ అన్నారు. వికసిత్ భారత్ సంకల్ప యాత్ర కార్యక్రమంలో భాగంగా శుక్రవారం నాగులుప్పలపాడు, చీర్వానుప్పలపాడు గ్రామాల్లో కేంద్ర ప్రభుత్వ కార్యక్రమాల గురించి అవగాహన కల్పించారు. సర్పంచ్ మేడికొండ చెన్నమ్మ, మందా హెప్సిరాణి, ఎంపీడీఓ జయమణి, అగ్రికల్చర్ ఏవో వెంకట్రావు, ఏపీఓ రవి, ఏపీఎం రవికుమార్, నాయకులు టీగ్రా, మేడికొండ మురళి, సుదర్శన్, సచివాలయ సిబ్బంది, వలంటీర్లు పాల్గొన్నారు.

- ఒంగోలు నియోజకవర్గంలో వీరే..

వైఎస్సార్ సీపీ జిల్లా అనుబంధ కమిటీల నియామకం

ఒంగోలు: వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అనుబంధ కమిటీల్లో ఒంగోలు నియోజకవర్గానికి చెందిన వారిని వివిధ హోదాల్లో నియమిస్తూ వైఎస్సార్ సీపీ కేంద్ర కార్యాలయం శుక్రవారం ఉత్తర్వులు జారీచేసింది. పార్టీ అధ్యక్షుడు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు వీరి నియమాకం జరిగినట్లు తెలిపారు.

- జిల్లా బీసీ సెల్ కమిటీ అధ్యక్షుడిగా గోలి తిరుపతిరావు, ఉపాధ్యక్షుడిగా మట్టి రాఘవ, ప్రధాన కార్యదర్శిగా పందీటి శ్రీనివాసరావు, కార్యదర్శిగా పల్లపు సుబ్బయ్య, తుళ్లూరి వెంకట నారాయణ, సంయుక్త కార్యదర్శిగా పాదర్తి ఆంజనేయులు, గుంటూరి మస్తాన్‌రావు
- జిల్లా మహిళా విభాగం కమిటీ అధ్యక్షులు తమ్మినేని మాధవి, ఉపాధ్యక్షులుగా బత్తుల ప్రమీల, జల్లిపల్లి సుబ్బులు, ప్రధాన కార్యదర్శిగా సాదం విజయలక్ష్మి, కార్యదర్శులుగా కావూరి సుశీల, నాగబోతు నిర్మల, చీమలదిన్నె గృహ లక్ష్మి, సంయుక్త కార్యదర్శిడి షేక్ సగీన, పిడుగురాళ్ల కోటేశ్వరమ్మ
- జిల్లా మైనార్టీ సెల్ కమిటీ అధ్యక్షునిగా సయ్యద్ జలీల్, ఉపాధ్యక్షులుగా మొహమ్మద్ సయ్యద్, సయ్యద్ అబ్దుల్ గఫూర్, షేక్ శ్రీను బాషా, ప్రధాన కార్యదర్శిగా అబ్దుల్ రజాక్, కార్యదర్శులుగా షేక్ హబీబ్, షేక్ అసీం, సంయుక్త కార్యదర్శులుగా షేక్ కరిముల్లా, షేక్ సుభాని
- జిల్లా పంచాయతీరాజ్ విభాగం కమిటీ ప్రధాన కార్యదర్శిగా కనుమూరి రమణయ్య, కార్యదర్శులుగా గంగవరపు అనీల్, కోడూరి గోపి, సంయుక్త కార్యదర్శిగా చలంచర్ల తిరుపతమ్మ
- జిల్లా ప్రచార విభాగం కమిటీ ఉపాధ్యక్షునిగా గండు మధు, ప్రధాన కార్యదర్శిగా మల్లవరపు వేణుగోపాల్‌రెడ్డి, కార్యదర్శులుగా పురిణి వెంకటేశ్వరరావు, నాయుడు వెంకట్రావు, సంయుక్త కార్యదర్శులుగా తుళ్లూరి వెంకట నారాయణ, కసుకుర్తి దుర్గాప్రసాద్
- జిల్లా ఎస్సీ సెల్ కమిటీ ఉపాధ్యక్షునిగా పత్రా రాజేష్ అలియాస్ బంగారం, ప్రధాన కార్యదర్శిగా పిల్లి ప్రసాద్, కార్యదర్శిగా కొత్తచిట్టిబాబు, సంయుక్త కార్యదర్శులుగా ఆబోతు రాము, దార్ల బాబూరావు
- జిల్లా విద్యార్థి కమిటీ అధ్యక్షుడిగా రేలా అమర్‌నాథ్ రెడ్డి, సంయుక్త కార్యదర్శిగా తోరంబాక వంశీ, ఉపాధ్యక్షులుగా నుసుం చంద్రశేఖర్, ప్రధాన కార్యదర్శిగా కోడూరి నవీన్ కృష్ణారెడ్డి, కార్యదర్శిగా చిలకల కిరన్ కుమార్, షేక్ ఫిజుల్లా, సంయుక్త కార్యదర్శిగా గుమ్మడి వెంకటేష్
- జిల్లా వాణిజ్య విభాగం కమిటీ ఉపాధ్యక్షుడిగా కూరపాటి ప్రసాద్, ప్రధాన కార్యదర్శిగా పోతూరి నాగ వెంకట ప్రసన్న కుమార్, కార్యదర్శిగా సికాకి సుధాకర్‌బాబు, కృష్ణారెడ్డి, సంయుక్త కార్యదర్శిగా పబ్బిశెట్టి వినోద్
- జిల్లా వికలాంగుల విభాగం ఉపాధ్యక్షుడిగా షేక్ సలాం, ప్రధాన కార్యదర్శిగా వల్లంరెడ్డి యశోద, కార్యదర్శిగా వాకా శ్రీనివాసరెడ్డి, బత్తుల ధనలక్ష్మి, సంయుక్త కార్యదర్శిగా షేక్ ఫజుల్
- జిల్లా చేనేత విభాగం కమిటీ ఉపాధ్యక్షుడిగా మేడా లక్ష్మీ నారాయణ, ప్రధాన కార్యదర్శిగా భండారు వెంకటాద్రి, కార్యదర్శిగా మునగాల శ్రీరాములు, భండారు ఏడుకొండలు, సంయుక్త కార్యదర్శిగా ఎనగళ్ల చక్రపాణి
- జిల్లా యువజన విభాగం కమిటీ ఉపాధ్యక్షుడిగా మలిశెట్టి శీనయ్యప్ప అలియాస్ దేవ, ప్రధాన కార్యదర్శిగా కటారి సాయి సంజీవ్‌కృష్ణ, కార్యదర్శిగా కొండూరి లక్ష్మయ్య, సాలే మహేష్, సంయుక్త కార్యదర్శిగా ముల్లంగి రవీంద్రారెడ్డి, పమ్మి అంజిరెడ్డి.

జిల్లా అనుబంధ కమిటీల్లో ఎస్ఎస్‌పాడు నాయకులు

చీమకుర్తి: వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కేంద్ర కమిటీ ఆదేశాల మేరకు సంతనూతలపాడు నియోజకవర్గానికి చెందిన నాలుగు మండలాల నుంచి పలువురిని జిల్లాలోని పలు అనుబంధ కమిటీల్లో వివిధ హోదాల్లో నియమించారు. వారి వివరాలు ...

- జిల్లా బీసీ సెల్ జనరల్ సెక్రటరీగా పల్లెపాటి అన్వేష్‌బాబు, సెక్రటరీలుగా ఎస్‌కే ఖాదర్‌బాషా, నూకల రాఘవ గజేంద్రకుమార్, జాయింట్ సెక్రటరీలుగా ఎస్.పురందరి దాస్, వల్లెపు వెంకటేశ్వర్లును నియమించారు.
- జిల్లా మహిళా విభాగం జనరల్ సెక్రటరీగా యాశం శ్రీదేవి, సెక్రటరీలుగా బీజం మేరీ, బుడంగుంట విజయ, జాయింట్ సెక్రటరీలుగా మహేశ్వరం ఝాన్సీరాణి, జే.మరియమ్మను నియమించారు.
- జిల్లా మైనారిటీ సెల్ జనరల్ సెక్రటరీగా షేక్ అబ్దుల్ మజీద్, సెక్రటరీలుగా షేక్ జహీర్, షేక్ సుభాని, జాయింట్ సెక్రటరీలుగా షేక్ రసూల్, షేక్ మహబూబ్‌బాషాను నియమించారు.
- జిల్లా పంచాయతీ రాజ్ విభాగం ప్రెసిడెంట్‌గా నర్రా సురేష్‌బాబు, జనరల్ సెక్రటరీగా గుడ్డపోతల రవి, సెక్రటరీలుగా బోయళ్ళ నరశింహారావు, కాకర్ల వెంకటేశ్వరరావు, దర్నాసి కృష్ణ, జాయింట్ సెక్రటరీలుగా బెల్లి వీరభద్రయ్య, యెన్నం శేషిరెడ్డిని నియమించారు.
- జిల్లా ప్రచార విభాగం జనరల్ సెక్రటరీగా డాకా రాజీవ్‌రెడ్డి, సెక్రటరీలుగా తేళ్ల రాజులు, తేళ్ల చంద్ర శేఖర్, జాయింట్ సెక్రటరీలుగా జక్కుల చంద్రశేఖర్, కావూరి ఏసేబును నియమించారు.
- జిల్లా ఎస్సీ సెల్ వైస్ ప్రెసిడెంట్‌గా మైనం అమర్‌నాథ్, జనరల్ సెక్రటరీగా పక్కెల వజ్రంబాబు, సెక్రటరీలుగా రాయపాటి విల్సన్, మిరిగ వెంకటేశ్వర్లు, జాయింట్ సెక్రటరీలుగా శీలం సురేష్, ఏజర్ల సుధాకర్ కుమార్
- జిల్లా విద్యార్థి విభాగం జనరల్ సెక్రటరీగా పాలపర్తి ప్రవీణ్‌చంద్, సెక్రటరీలుగా షేక్ మహ్మద్ ఫరూక్, ఆత్యాల దావీదు, జాయింట్ సెక్రటరీలుగా కాకుమాను శశికాంత్, కొప్పోలు ప్రవీణ్‌కుమార్
- జిల్లా వాణిజ్య విభాగం జనరల్ సెక్రటరీగా లింగా రామకృష్ణారెడ్డి, సెక్రటరీలుగా కొణిజేటి వెంకట సుధీర్‌బాబు, కొమ్మాలపాటి రామయ్య, జాయింట్ సెక్రటరీలుగా చింతా శ్రీనివాసరెడ్డి, కే.వెంకటేశ్వర్లు
- జిల్లా వికలాంగుల విభాగం జనరల్ సెక్రటరీగా కాట్రగడ్డ శ్రీనివాసరావు, సెక్రటరీలుగా బొమ్మల కోటయ్య, కోమటిగుంట వెంకటేష్, జాయింట్ సెక్రటరీగా వల్లంరెడ్డి అంజిరెడ్డి
- చేనేత విభాగం ప్రెసిడెంట్‌గా సోమా యానాదిశెట్టి, వైస్ ప్రెసిడెంట్‌గా పులిపాటి సాంబశివరావు, సెక్రటరీలుగా దొంతు సుబ్బారావు, ఉడతా నరశింహరావు, శీలం శ్రీనివాసులు
- యువజన విభాగం జనరల్ సెక్రటరీగా మారెడ్డి ప్రతాప్‌రెడ్డి, సెక్రటరీలుగా మారెళ్ళ కిరణ్, పోతినేని శ్రీనివాసరావు, జాయింట్ సెక్రటరీలుగా కత్తి శివ, మొగిలిశెట్టి వెంకటేశ్వర్లును నియమించారు.


ఇదీ అంగన్‌వాడీ వర్కర్ల నిర్వాకం

- వందల కొద్దీ కోడిగుడ్లు దాచిన వైనం
- ఇవ్వకపోవడంతో పురుగులు పట్టిన టేక్ హోమ్ రేషన్

మద్దిపాడు: అంగన్‌వాడీ వర్కర్లు నాలుగు రోజులుగా జీతాలు పెంచాలంటూ ధర్నాలకు దిగిన క్రమంలో చిన్నారులు, గర్భిణులు, బాలింతలకు పౌష్టికాహారం అందించేందుకు సచివాలయ సిబ్బందిని వినియోగిస్తున్నారు. శుక్రవారం అంగన్‌వాడీ సెంటర్‌లలో చాలా వరకూ వర్కర్లు తాళాలు ఇవ్వక పోవడంతో రెవెన్యూ శాఖ ఉద్యోగుల సమక్షంలో పంచనామా రాసి సెంటర్‌లలో ఉన్న సరుకులను స్వాధీనం చేసుకున్నారు. ఈక్రమంలో కొన్ని సెంటర్లలో కోడిగుడ్లు వందల సంఖ్యలో ఉండడం గమనార్హం. సెంటర్‌లలోని గురువారం రాత్రే ఖాళీ సిలిండర్లు ఉంచి నిండు సిలిండర్లు ఇళ్లకు చేరవేసుకున్నారు. అంతే కాకుండా మరి కొందరు అత్యుత్సాహం చూపుతూ పైపులు కోసి వేశారు. సరుకులు కందిపప్పు టేక్ హోమ్ రేషన్ తీసుకునే వారికి ఇవ్వకుండా నిల్వ చేయడంతో పురుగు పట్టిపోయాయి. పాలు పంపిణీ చేయకపోవడంతో పాలు మురిగిపోయి కుళ్లి వాసన వేస్తున్న పరిస్థితి. అంగన్‌వాడీ సెంటర్లలో ఉండాల్సిన రికార్డులు మొత్తం ఇళ్లకు చేరవేసి లెక్క తెలియకుండా చేయడానికి ముమ్మరంగా ప్రయత్నించినట్లు వెల్లడైంది.



మద్దిపాడులోని ఒక అంగన్‌వాడీ సెంటర్‌లో ఎనిమిది వందలకు పైగా కోడిగుడ్లు లోపలి గదులలో దాచి ఉంచిన దృశ్యం



మరో అంగన్‌వాడీ సెంటర్‌లో కందిపప్పు పురుగులు పట్టిన దృశ్యం